ప్రజాశక్తి

శనివారం 25 ఫిబ్రవరి 2023 — 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడ వన్‌టౌన్ హెడ్ పోస్టాఫీసు వద్ద ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర నాయకులు దోనేపూడి కాశీనాథ్, పశ్చిమ, సెంట్రల్ కార్యదర్శులు బి.సత్యబాబు, డి.రమణరావు, పార్టీ శ్రేణులు; అంతర్‌చిత్రంలో ఇబ్రహీంపట్నంలో జరిగిన ధర్నాలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా నాయకులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, పార్టీ శ్రేణులు

ఉయ్యూరులో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, చిత్రంలో జిల్లా నాయకులు శివనాగేంద్రం, అంతర్‌చిత్రంలో మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న బూర సుబ్రహ్మణ్యం

ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌పై

నిరసన వెల్లువ

సిపిఎం ఆధ్వర్యాన ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ధర్నాలు

కేంద్ర బడ్జెట్‌పై నిరసనలు వెల్లువెత్తాయి. ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు వ్యతిరేకంగా శుక్రవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ప్రజలు నిరసనలు వ్యక్తం చేశారు. సిపిఎం పిలుపు మేరకు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో మొత్తం 16 కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ, తిరువూరు, ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట నందిగామ, గంపలగూడెం, ఎ.కొండూరు, మైలవరం, వత్సవాయి, కృష్ణాజిల్లా మచిలీపట్నం, ఉయ్యూరు, గుడివాడ, గన్నవరం, బంటుమిల్లి, చల్లపల్లి, ఘంటసాలల్లో నిరసనలు వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ధరలు, సామాన్యులపై పన్నులు తగ్గించాలని, ఉపాధి కల్పించాలని ఆందోళనలు నిర్వహించారు. తగ్గించిన సబ్సిడీలు పెంచాలని, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన విభజన హామీల అమలుకు నిధులు కేటాయించాలని ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుల ముంచి అదానీకి దోచిపెట్టిందన్నారు. కేంద్ర బడ్జెట్లో కార్పొరేట్ల జేబులు నింపి, ప్రజలపై భారాలు మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాని ఆస్తులను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని, ధైర్యం, ముఖ్యమంత్రి జగన్ కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలపై నోరు విప్పాలని అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు స్పందించాలని కోరారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు మాట్లాడుతూ బిజెపి, మోడీ ఆంధ్రప్రదేశ్‌కు తీరని ద్రోహం చేసినా, వైసిపి దాసోహం అనటం శోచనీయమన్నారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

కంగారొద్దు...తర్వలోనే బలమైన నేత వస్తాడు...

- టిడిపి శ్రేణులకు చంద్రబాబు భరోసా
- వైసిపిని తరిమికొట్టాలని పిలుపు

టిడిపి నేత దొంతు చిన్నా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి - గన్నవరం : "పార్టీ నాయకత్వం మొత్తం ఏకతాటిపై నడిచి బలాన్ని పెంచుకోవాలి... మీకు త్వరలోనే బలమైన నాయకుడు వస్తాడు...కంగారు పడొద్దు" అని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ పార్టీ గన్నవరం నియోజకవర్గ శ్రేణులకు భరోసా ఇచ్చారు. గన్నవరంలో ఎంఎల్ఎ వంశీ అనుచరులు, వైసిపి కార్యకర్తల దాడిలో ధ్వంసమైన టిడిపి కార్యాలయాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. రిమాండ్‌లో ఉన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. టిడిపి కార్యాలయంపై దాడి గురించి ఆ పార్టీ నాయకులు చంద్రబాబు దష్టికి తీసుకువెళ్లారు. చంద్రబాబు రాక సందర్భంగా గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ వైసిపి దద్దమ్మలను తరిమి కొట్టాలని, వారిని ఊళ్లలోకి రానీయొద్దని అన్నారు. గన్నవరంలో టిడిపి నాయకుడు కోనేరు సందీప్ వాహనంపై ఐదు లీటర్ల పెట్రోల్ పోసి నిప్పంటించారని అన్నారు. దాడిలో ఐదు కార్లు, స్కూటర్లను ధ్వంసం చేశారన్నారు. పార్టీ కార్యాలయంలోకి వెళ్లి కంప్యూటర్లను పగలగొట్టారని పేర్కొన్నారు. పక్కనే విమానాశ్రయం ఉందని, గట్టిగా సైరన్ వేస్తే వినపడే దూరంలో ముఖ్యమంత్రి, గవర్నర్ కార్యాలయాలు ఉన్నాయని, వందలాది మంది పోలీసులు రోడ్డుపై పహారా కాస్తున్నారని, అయినా వైసిపి నాయకులు, రౌడీలు చెలరేగిపోయి భయానక వాతావరణం సష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నాయకులు, శ్రేణులు మీరు బెదిరిస్తే బెదిరిపోరని అన్నారు. ప్రాణాలను ఫణంగా పెట్టయినా పోరాడతారని అన్నారు. ఐదు కోట్ల మంది ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ తమదన్నారు. వైసిపి దుష్ట శక్తులను వదిలే ప్రసక్తే లేదన్నారు. ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు భరోగా ఉంటామన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన దొంతు చిన్నా ఇంటికెళ్లి దుర్భాషలాడడం, బెదిరింపులకు పాల్పడడం, దాడికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. బెదిరింపులకు పాల్పడిన రౌడీ మూకలపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని కోరేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళితే పట్టించుకున్న నాథుడు లేడన్నారు. తమ పార్టీ నాయకుడు పట్టాభి పోలీసులను గట్టిగా నిలదీశారని, ఆ తర్వాత టిడిపి కార్యాలయంపై వైసిపి గుండాలు దాడికి తెగబడ్డారని తెలుసుకొని నాయకులతో (మిగతా 6లో)

పట్టాభి పోలీసు కస్టడీ పిటిషన్ తిరస్కరణ

- తమ పరిధికాదని గన్నవరం కోర్టు వ్యాఖ్య
- పైకోర్టుకు వెళ్లాలని సూచన
- హైకోర్టులో విచారణకు రాని పట్టాభి బెయిల్ పిటిషన్

ప్రజాశక్తి - గన్నవరం : రిమాండ్‌లో ఉన్న టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిని తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ గన్నవరం కోర్టులో పోలీసులు వేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి విచారణ జరిపారు. పట్టాభిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఈ కేసులో విచారణ నిమిత్తం ఆయనను రెండు రోజులపాటు తమ కస్టడీకి అప్పగించాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు ఎస్‌సి, ఎస్‌టి కేసు విచారణకు సంబంధించి కస్టడీ పిటిషన్ విచారించే పరిధి తమకు కాదని తిరస్కరించింది. దీనిపై పైకోర్టుకు వెళ్లాలని న్యాయమూర్తి పోలీసులకు సూచించారు. మరోవైపు పట్టాభికి బెయిల్ నిమిత్తం హైకోర్టులో పట్టాభి తరపు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరగలేదు. ఈ కేసులో పట్టాభి తరపున వాదించే న్యాయవాదిపై పోలీసులు కేసు నమోదు చేసినందున ఈ పిటిషన్ విచారణకు రాలేదని తెలిసింది. అలాగే ఈ న్యాయవాదిపై పోలీసులు కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని న్యాయవాదులు శుక్రవారం తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.

ఇళ్ల క్రమబద్ధీకరణ జరిగేనా..!

- ఆరు దశాబ్దాలుగా పట్టాల కోసం ఎదురుచూపు
- గృహ నిర్మాణాలకు నోచని 400 కుటుంబాలు
- జిఒ463 వర్తింపుకు విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన పేదలు ఆరు దశాబ్దాలుగా ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్నారు. పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వ గహ నిర్మాణ పథకానికి నోచుకోవడం లేదు. ఎన్నికలకు ముందు పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినప్పటికీ, నోటిఫికేషన్ జారీతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేసే గహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటుంటే, ఇక్కడ ప్రజలు మాత్రం అందుకు నోచుకోవడం లేదు. మండలంలోని నున్న జడ్పీ హైస్కూల్ సమీపంలో ప్వరపేట ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్నారు. నున్నలోని బూర్గుల చెరువు ప్రాంతంలో ఆర్‌ఎస్ నంబరు 537లో పేదలు ఆరు దశాబ్దాలకుపైగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం 400

కుటుంబాలు ఆప్రాంతంలో నివసిస్తున్నాయి. అది చెరువు భూమి కావడంతో అనేక సంవత్సరాలుగా ప్రజలు పట్టాలకు నోచుకోవడం లేదు. చివరికి ఇల్లు నిర్మించుకోవాలన్నా ఆంక్షలు అడ్డు వస్తున్నాయి. గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పక్కా భవనాలు నిర్మిస్తుండగా, ఉప్పరపేటలో మాత్రం రేకుల షెడ్డుల్లోనే పేదలు నివసిస్తున్నారు. కనీసం గృహ నిర్మాణ పథకాల కింద ఇళ్లు నిర్మించుకునేందుకు కూడా రెవెన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వని పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో ఎన్నికలకు (మిగతా 6లో)

ప్రభుత్వ ఉద్యోగాలిప్పిస్తానని రూ.12 లక్షలకు టోకరా

ప్రజాశక్తి - భవానీపురం : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నలుగురికి ఓ వ్యక్తి రూ.12 లక్షల వరకూ టోకరా వేసిన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లికి చెందిన రామినేని వీర వెంకట సుధీర్ ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తుండగా, 2020లో విజయవాడ భవానీపురం శివాలయం వద్ద నివాసం ఉంటున్న మల్లంపల్లి కనకదుర్గ అనే మహిళ ద్వారా రాజశేఖర్ అనే వ్యక్తి సుధీర్‌కు పరిచయం అయ్యాడు. రాజశేఖర్ తాను ఏపి సిఎంఒలో పనిచేస్తున్నానని, దళిత వాయిస్ అనే పత్రిక కూడా నడుపుతున్నానని, తన పలుకుబడితో ఆప్కాస్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని ఇప్పిస్తానని నమ్మ బలికాడు. దీంతో సుధీర్ 2020 మార్చి 4న రూ.1.50 లక్షలు, అతని మేనల్లుడు వరసయ్యే చండిక నాగ శ్రీకాంత్ రూ.3.50 లక్షలు, బంధువులైన లోకం రామ (మిగతా 6లో)

సిపిఎం అభిమాని చంద్ర గోవర్ధన్ మృతి

ప్రజాశక్తి-నందిగామ : సిపిఎం సానుభూతిపరులు, అడవిరావులపాడు ప్రాథమిక సహకార సంఘం సొసైటీ మాజీ అధ్యక్షులు చంద్ర గోవర్ధన్ (90) శుక్రవారం మృతిచెందారు. చంద్ర గోవర్ధన్ కు కుమారుడు వెంకటేశ్వరరావు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుమార్తె చంద్ర రమాదేవి హైకోర్టు న్యాయవాది,అల్లుడు చక్రవర్తి వ్యాపారవేత్త. చంద్ర గోవర్ధన్ సోదరుడు చంద్ర లక్ష్మీ నారాయణ సిపిఎం తరపున కమ్మవారిపాలెం-రాఘవాపురం సర్పంచ్ గా పని చేస్తున్న సమయంలో గోవర్ధన్ సిపిఎం జెండా పట్టుకుని ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాడారు. కమ్మవారిపాలెం గ్రామ సిపిఎం నాయకుడుగా సమస్యలు పరిష్కారానికి ఎంతో కృషి చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన వరకు గోవర్ధన్ సిపిఎం జెండా పట్టుకుని ప్రజా సమస్యలపై ప్రజలు పక్షాన నిలబడ్డారు. తన ఇంటికి ఎవరు వచ్చిన కామ్రేడ్ అంటూ సంబోదిస్తూ మంచినీరు, టీ తాగండి అంటూ మర్యాద చేసేవారు. గోవర్ధన్ అడవిరావులపాడు ప్రాథమిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులుగా ఎంతో కృషి చేశారు. గోవర్ధన్ సొసైటీ అధ్యక్షులు గా బాధ్యతలు చేపట్టే నాటికే కుంభకోణంలో అడవిరావులపాడు ప్రాథమిక సహకార సంఘం ను తన మీదకేసుకుని లాభాలబాటలోకి పయనింప చేశారు. చంద్ర గోవర్ధన్ భౌతికకాయంకు శుక్రవారం సాయంత్రం సిపిఎం ఎన్టిఆర్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం,మాజీ ఎంపిపి కోవెలమూడి వెంకట నారాయణ, పోపూరి సంగీతరావు,ఎవి నారాయణ, పత్తి పాటి శ్రీనివాసరావు పూల మాలలు తదితరులు నివాళులు అర్పించారు.

చంద్ర గోవర్ధన్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు చనుమోలు సైదులు,ఖాసిం తదితరులు

నందిగామ ఎంఎల్ఎ నివాళులు

చంద్ర గోవర్ధన్ భౌతికకాయంను నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు సందర్శించి నివాళులు అర్పించారు. కెడిసిసి బ్యాంకు చైర్మన్ కొమ్మినేని రవి శంకర్ నివాళులర్పించారు.

గంజాయి స్వాధీనం : ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తుల నుండి నాలుగు కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని భవానీపురం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్ మహిళా ఎస్.ఐ. అనూషకి రాబడిన సమాచారం మేరకు శుక్రవారం విద్యాధరపురం షాదీఖానా వద్ద గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు వెళ్ళగా అక్కడ గోళ్ళ సాయి, షేక్ సుభాని అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారివద్ద నుండి నాలుగు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తుల నుండి రెండు కిలోలు చొప్పున గంజాయి స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదుచేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ లాలం ప్రసాద్ తెలిపారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎపి లోకాయుక్త జస్టిస్ లక్ష్మణారెడ్డి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి శుక్రవారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికి లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డికి శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

దేవాదాయ మంత్రి కొట్టును కలిసిన ఆలయ చైర్మన్ కర్నాటి

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి వద్ద గల కార్యాలయంలో శుక్రవారం దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, చింతా సింహాచలం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు చైర్మన్‌కి మరియు సభ్యులకు మంత్రి కొట్టు సత్యనారాయణ అభినందనలు తెలిపి, ఆలయ అభివృద్ధికి విశిష్ట కృషి చేయాలని కోరారు, ఆలయ అభివృద్ధి కొరకు నా పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని మంత్రి తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తెలుగుదేశం 52వ డివిజన్ అధ్యక్షులు ఆళ్ల మోహనరావుకి శుక్రవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బుద్ద వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బీసీ మైనార్టీ నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల మీరా, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న రూ. 25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్ ఉమ్మిడి వెంకటేశ్వరరావు (చంటి), నాయకులు కొట్టేటి హనుమంతరావు, ఈగల సాంబ, కామా దేవరాజ్, గుర్రం కొండ, కాండ్రేగుల రవీంద్ర, సోమి వెంకటేశ్వర్లు, తుపాకులు వెంకటేశ్వరరావు, పిళ్ళా సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట - చిల్లకల్లు రహదారి పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : చిల్లకల్లు ప్రజల చిరకాల వాంఛ అయినా విశాలమైన ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు నెల రోజులలో పూర్తికానున్నాయని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు ఉదయభాను తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 14 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులలో ముఖ్యమైన విభాగాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పారిశ్రామిక వాడగా రోజురోజుకు విస్తరిస్తున్న జగ్గయ్యపేట పట్టణ ప్రజల సౌకర్యార్థం ఇరుకుగా ఉన్న ఈ రహదారిని 14 కోట్ల రూపాయల వ్యయంతో ఫోర్ లైట్ నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, నాయకులు మారిశెట్టి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఈనెల 27 నుంచి జగ్గయ్యపేట ఎస్‌జిఎస్ కళాశాల గ్రౌండ్ నందు రాష్ట్రస్థాయి మహిళా ఆహ్వాన కబడ్డీ పోటీలు జరగనున్నాయని ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం కాలేజీ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ మా సోదరులైన సామినేని వెంకట మల్లికార్జున ప్రసాద్ (ఎస్ వి ఎం ప్రసాద్) మెమోరియల్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు 13 జిల్లాల నుంచి ప్రముఖ టీం లు రానున్నాయని తెలిపారు. ఈ పోటీలను రాష్ట్ర హోం విపత్తు నిర్వహణ శాఖమాత్యులు తానేటి వనిత ప్రారంభిస్తారని, చివర రోజున బహుమతి ప్రదానోత్సవానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖమాత్యులు శ్రీమతి ఆర్కే రోజా రానున్నారని తెలిపారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ ఉదయభాను

గడువులోగా అంబేద్కర్ స్మృతివనం పూర్తి చేయాలి

● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి-విజయవాడ : అంబేద్కర్ స్మృతివనం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. స్వరాజ్యమైదానంలో జరుగుతున్న అంబేద్కర్ స్మృతివనం పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ స్మృతివనం పనులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వాటిని నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని కోరారు. అంబేద్కర్ స్మృతివనం, 128 అడుగుల కాంస్య విగ్రహ పనులను అనుకున్న సమయానికి పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే అదనంగా పనిచేసే వారిని ఏర్పాటు చేసుకుని,రాత్రి వేళలలో కూడా పనులు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఫ్లోరింగ్ కోసం ఉంచిన గ్రానైట్ డిజైన్స్‌ను పరిశీలించారు. రెండు రోజుల్లో విగ్రహం బాట్ల పార్ట్శలను నిలపెట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ పాండు రంగారావు, ఏపీ.ఐ.ఐ.సి. అధికారులు , కే.పి.సి. ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో కలిసి పనులను పరిశీలిస్తున్న కమిషనర్

వైసిపి పాలనలో రాష్ట్రం తిరోగమనం

● టిడిపి నాయకులు కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక ధరలను పెంచేసి భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా చేసిందని, దీంతో దీనిపై ఆధారపడి జీవిస్తున్న 53 వేల మంది కార్మికులు అనేక ఇబ్బందులకు గురయ్యారని ఇటీవల తెలుగుదేశం పార్టీ చేరిన కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రి జగన్‌పై మండిపడ్డారు. అలాగే రాష్ట్ర భవిష్యత్ కోసం, భవిష్యత్తు తరాల కోసం టిడిపి, జనసేన కలిసి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని లక్ష్మీనారాయణ చెప్పారు. శుక్రవారం వన్‌టౌన్‌లోని బుద్దా వెంకన్న నివాసానికి వచ్చిన కన్నా లక్ష్మీనారాయణకు బుద్దా వెంకన్న, కేశినేని చిన్ని, నాగుల్ మీరా సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా తిరోగమనం దిశగా పడిపోయిందని విమర్శించారు. మద్యం, మైనింగ్, మట్టి, ఇసుక ద్వారా అవినీతి చేశారని, ఇసుక లేక నిర్మాణ పనులు లేక, కార్మికులు అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు.

పట్టాభి భార్యకు తెలుగు మహిళల పరామర్శ

ప్రజాశక్తి-నందిగామ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి భార్య చందనను నందిగామ టిడిపి ఇంచార్జ్ తంగిరాల సౌమ్య తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత , తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర, అంగన్వాడీ డ్వాక్రా విభాగం రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బొప్పన నీరజ, కురగంటి ప్రవీణలు శుక్రవారం పరామర్శించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బాధ్యతల నుంచి తప్పించాలని వినతి

ప్రజాశక్తి -తిరువూరు : ప్రస్తుతం అమలులో ఉన్న ధాన్యం కొలుగోలు కేంద్రాల్లో సహకార సంఘ ఉద్యోగులను బాధ్యతల నుంచి తప్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు శుక్రవారం విజయవాడలో సివిల్ సప్లయ్ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వీరపాండ్యన్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామస్థాయి లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సహకార సంఘాల సిబ్బంది పడుతున్న ఇబ్బందులను పూర్తిగా ఆయనకు వివరించారు. 2019వ సంవత్సరం నుంచి సహకార సంఘాల్లో నియామకాల ప్రక్రియ లేకపోవడంతో పనిచేస్తున్న ఉద్యోగులు పదవి విరమణ చేసి వెళ్లడం, కొంతమంది ఉద్యోగులు జిల్లా బ్యాంకుల్లో పదోన్నతులు పొందటంతో ఇద్దరు ముగ్గురు ఉద్యోగులతో సహ కార సంఘాలు ప్రయాణం చేస్తున్నాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల విధులు నిర్వహించాలంటే అనేక ఇబ్బందులకు ఉద్యోగులు గురవుతున్నారని అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. దీనికితోడు కొన్ని ప్రాం తాలలో రాజకీయ కారణాల దృష్ట్యా ధాన్యం కొనుగోలులో ఉన్న ఇబ్బంది లను రైతులకు తెలియజేసిన సందర్భంలో ఉద్యోగులపై భౌతిక దాడులకు పాల్పడటం జరుగుతుందని డైరెక్టర్‌కు వివరించినట్లు అసోసియేషన్ నాయకులు బొల్లినేని రఘురామ్ తెలిపారు.

చిరుధాన్యాల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలని గరికపాడు కె వి కే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ప్రభావతి అన్నారు. ప్రపంచ చిరుధాన్యాల వినియోగ సంవత్సరం సందర్భంగా మండలంలోని గరికపాడులో ఉన్న డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం చిరుధాన్యాల వినియోగంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్ర వేత్తలు ప్రభావతి, రాజనరసింహ మాట్లాడుతూ అన్ని పోషక విలువలు కలిగిన చిరుధాన్యాల వినియోగాన్ని ఆహారంలో పెంచాలన్నారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటసుబ్బయ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐ వెంకట్ రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

షార్ట్ ఫిలిం టీజర్ విడుదల

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రోల్ ఫోకస్ యూట్యూబ్ ఛానెల్ వారు నిర్మించిన 'నీ ఊపిరి' షార్ట్ ఫిల్మ్ టీజర్‌ను శుక్రవారం శ్రీరాం ధనుంజయ విడుదల చేశారు. ఈ చిత్రం ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఆడ పిల్లల మీద జరిగే అఘాయిత్యాల ఆధారంగా కథ ఉంటుందని దర్శకుడు అన్వర్ షేక్ తెలిపారు. ఈ చిత్రంలో డిఓపి పవన్ గాలం, డిఐ నరేంద్ర నాయిని, మ్యూజిక్ వలివా, ఆర్టిస్ట్ లు రామ్ కన్నా, లక్కీ, అఖిల శివోల్లా, గీత, భావన, జి.కె లు నటించారు. గౌరవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు ముత్తవరపు వెంకటేష్, వేదులపురి సైదా, జై రెడ్డి, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. గుడ్లవల్లేరు మండలంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపుని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర గుడివాడ కోఆపరేషన్ అర్బన్ బ్యాంకు చైర్మన్ పిన్నమనేని పూర్ణ వీరయ్య (బాబ్జి), గుడివాడ నియోజిక వర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జ్ రావి వెంకటేశ్వర రావులు ప్రారంభించారు. మెగా మెడికల్ క్యాంపులో 12 విభాగాలకు సంబందించిన డాక్టర్లు పాల్గొని వైద్య సహాయాన్ని అందించారు. మెగా మెడికల్ క్యాంపు ద్వారా సుమారు 2500 మందికి వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా మందులు, కళ్ళ జోడులు అందచేశారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నుంచి వచ్చిన వైద్య సిబ్బంది క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. అన్ని ప్రముఖ హాస్పిటల్స్ నుంచి వచ్చిన వైద్య సిబ్బంది మెగా మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు. గుండె, షుగర్, బిపి, గైనిక్, దంత, ఆర్థో, కంటికి సంబందించిన సమస్యలతో పాటు జనరల్ మెడికల్ సమస్యలతో బాధ పడుతున్నవారికి వైద్య సేవలు అందజేశారు. మెగా మెడికల్ క్యాంపు లో వైద్య సేవలు పొందెందుకు వచ్చిన వారికి అన్న క్యాంటీన్ ద్వారా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని వెనిగండ్ల రాము చేతులమీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, వల్లభనేని వెంకటరావు, ఈడుపుగంటి ఉమామహేశ్వరరావు, పొట్లూరి రవి, జంగం మోహనరావు, చాపరాల బాలాజీ, చాపరాల రాజా, అట్లూరి ప్రసాద్, వీరమాచినేని శివప్రసాద్, గుడివాడ నియోజకవర్గ తెలుగు మహిళ తూము పద్మ, వైస్ ఎంపీపీ మరీదు నాగ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ టీ. నాగలక్ష్మి ముఖ్య నాయకులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు ప్రారంభిస్తున్న నాయకులు

దళిత యువకుడిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఎస్సీ, ఎస్టీలు మా రోడ్డుపై నడిచే హక్కు లేదంటూ కుల ఉన్మాధులు పుచ్చగడ్డ గ్రామం వద్ద ఉద్దేశ పూర్వకంగా దారికాచి బొంతు గణేష్ అనే యువకుడిపై దాడి చేయడంతో తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, అతనికేమైన జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు దోవ గోవర్ధన్ హెచ్చరించారు. చల్లపల్లి మండలం పుచ్చగడ్డ గ్రామానికి చెందిన బొంతు గణేష్ ఇంటికి వెళుండగా రోడ్డుకి అడ్డంగా ఎడ్ల బండ్లు పెట్టి గణేష్‌పై అదే గ్రామానికి చెందిన డొక్కు సోమరాజుయాదవ్, అతని అనుచరులు కలిసి ఉద్దేశ పూర్వకంగా దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నం చేయడం బాధాకరం అన్నారు. పచ్చగడ్డ గ్రామంలోని ఎస్సీ కులస్తులు చల్లపల్లి మండల కేంద్రానికి ఏ పని నిమిత్తం వెళ్లి రావాలన్నా గ్రామంలో ఉన్న యాదవ కాలాని వైపుగా వెళ్లి రావాలని, అది నచ్చని కొందరు ఆ కాలనీవాసులు ఈ విధమైన కుల ఉన్మాదంతో రెచ్చిపోతూ అవమానకరమైన మాటలతో అవమానిస్తూ... భౌతిక దాడులకు దిగడాన్ని సహించేది లేదన్నారు.దాడులు చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుని ఎస్సీ కాలనీవాసులకు రక్షణ కల్పించాలని గోవర్ధన్ డిమాండ్ చేశారు. పోలీసులు ఈ కేసు విషయంలో అలసత్వం వహిస్తే ఉద్యమ కార్యచరణకు పిలుపునిస్తామని తెలిపారు.

తీవ్రంగా గాయపడిన బొంతు గణేష్

వైవి రావు మరణం తీరని లోటు

ప్రజాశక్తి-గన్నవరం : వైవిరావు మరణం ఆర్ టి సి కార్మికులకు తీరని లోటు అని గన్నవరం డిపో కార్యదర్శి టివి కొటేశ్వరరావు అన్నారు. శుక్రవారం గన్నవరం ఆర్‌టిసి డిపోలో వై వి రావు సంస్కరణ సభ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథి గా కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల కోసం కార్మికుల పక్షాన నిలిచి పోరాటం చేసారని, ఉమ్మడి రాష్టంలో కూడా కార్మికుల ప్రయోజ నాల కోసం పోరాడి హక్కులను సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యం డి ప్రసాద్ వై ఎస్ ఆర్ కార్యదర్శి బి సంజీవ,యం ఎన్ యూ జిల్లా కార్యదర్శికి బాజ్జి, జిల్లా ప్రసిడెంట్ ఏ జె రత్నాకర్, గౌరవ అధ్యక్షులు వి ప్రసాద్, రంగారబ్బు, టి కె రావు,రమేష్, మలేశ్వరవు, ఆర్‌టిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు అందజేయాలని నిరసన

ప్రజాశక్తి-గుడివాడ : టీడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే పంపిణి చేయాలని సిపిఐ జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి టి.తాతయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో సిపిఐ నియెజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, ఏఐటియుసి నాయకులు దుంపల నరసింహస్వామి అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బి.శ్రీను, ఎం.పద్మారావు, ఎం.సత్యనారాయణ, జి.దుర్గారావు, ఆర్.గౌర్నాయుడు. తదితరులు పాల్గొన్నారు.

'కౌమార దశలో అస్థిత్వం, ఆరోగ్యం'పై సదస్సు

ప్రజాశక్తి-గన్నవరం : యుక్త వయస్సులో వచ్చే సందేహాలు ,భావోద్వేగాల గురించి ప్రశ్నలు అడిగి తెలు సుకోవాలని మోటివేషనల్ స్పీకర్ మధువంతి చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 'కౌమార దశలో లైంగికత, అస్థిత్వము, ఆరోగ్యం' పై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మధువంతి ప్రసంగిస్తూ యుక్త వయస్సు లో అందరిలోనూ తలెత్తే లైంగికత ,లింగ వివక్ష గురించిన సందేహాలను నివత్తి చేసుకోవాలని తెలిపారు. అప్పుడే సరైన మానసిక, శారీరిక ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమములో రెడ్ క్రాస్ ఛైర్ పర్సన్ చిన్ని మాధవి, ప్రధాన ఉపాధ్యాయిని అనిత, రంజని,శ్రీమతి రుజ్వాన గారు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మధువంతి

కోటయ్య స్వామి ఆలయంలో ఉరుసు మహోత్సవం

- 3 వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి.. గన్నవరం : స్థానిక కొత్తపేటలోని శ్రీ కోటయ్య స్వామి ఆలయంలో శుక్రవారం ఉరుసు మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గన్నవరం పట్టణ కృష్ణ బలిజ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో 3 వేల మందికి అన్న సమారాధన గావించారు. పూసల, కృష్ణబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొలా భవాని మణికంఠ, కృష్ణబలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొలా అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వీసం శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు అత్తు లూరి మల్లిఖార్జునరావు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు కోటయ్యస్వామిని దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలోని లడ్డును వేలంపాటలో వీసం శ్రీనివాసరావు దంపతులు దక్కించుకున్నారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై కోటయ్యస్వామిని పురవీధుల్లో ఊరేగించారు. కష్ణబలిజ సంఘం పట్టణ గౌరవాధ్యక్షులు వీసం ప్రసాదరావు, నందిగామ సంఘం అధ్యక్షులు వీసం గోపాలకష్ణ, పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లడ్డు అందుకుంటున్న శ్రీనివాసరావు దంపతులు

ఆర్‌కెకు డాక్టరేట్ రావడం అభినందనీయం

ప్రజాశక్తి-గుడివాడ : జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె)కు వివిధ సేవలు అందించినందుకు హైదరాబాద్‌కు చెందిన హెచ్‌ఎస్‌సి యూనివర్సిటీ డాక్టరేట్‌ను అందజేయడం అభినందనీయమని జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, చరణ్, జగదీష్, సురేష్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక సత్యనారయణపురంలోని ఆర్.కె కార్యాలయంలో జనసేన నాయకులు ఆర్.కెను ఘనంగా దుశాలవా, పూలదండలతో సత్కరించారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతున్న వ్యక్తికి ఆర్థిక సాయాన్నిగుడివాడ నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు అందజేశారు. మండలం లోని వెలుతురుమిల్లి గ్రామానికి చెందిన దివి కొండబాబు విద్యుత్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా... ఆయన కుటుంబానికి రావి వెంకటేశ్వరరావు 10,000 వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

చాపరాల రాజాను సన్మానిస్తున్న లయన్స్ ప్రతినిధులు

చీరల పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో శుక్రవారం అడుసుమిల్లి వరలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 50 మంది నిరుపేద మహిళలకు చీర పంపిణీ చేసినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని లైన్ చాపరాల రాజా చేతుల మీదుగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లైన్ చాపరాల రాజాను లయన్స్ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఫణిగోపాల్, పరంధామయ్య, విశ్వేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాతినేనివారి చెరువు ప్రక్షాళన ఎప్పుడో?

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ గ్రామ పంచాయతీకి చెందిన తాతినేనివారి చెరువు పోరంబోకు భూమి ఆక్రమణల తొలగింపులో మీనమేషాలు లెక్కిస్తున్న అధికారుల వైఖరి పలు అనుమానాలకు తావిస్తోంది. ఆక్రమణల తొలగింపు వ్యవహారంపై విచారణ చేపట్టి విధినిర్యహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంభందిత అధికారులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రంజిత్ బాషా జిల్లా పంచాయతీ అధికారికి ,ఉయ్యూరు ఆర్ డిఓ ,మొవ్వ తహశీల్దారు లకు ఈఏడాది జనవరి 20న ఆర్ సి ఎల్ 4,72/2023 నెంబరు గల లేఖలో ఆదేశాలు జారీ చేశారు. ఇదే విషయంతో పాటు సమీపంలోని నివాసగహ సముదాయం నుండి చెరువులోకి అను సంధానం చేసిన మురుగునీటి వలన చెరువు నీరు కలుషితమై దుర్వాసన వస్తోందని పలుమార్లు స్థానికులు అధికారులకు అర్జీలు దాఖలు చేసుకున్నారు. ఈ క్రమంలో ఇటీవల హడావుడిగా పంచాయతీ అధికారులు తాతినేని వారి చెరువు గట్టుపై ఉన్న ఆక్రమణలను ఇసుమంతైనా కదపకుండా రోడ్డు ప్రక్కన గ్రామ పంచాయతీ చెరువు పోరంబోకు సంభందిత స్థలం ఎవరైనా ఆక్రమించిన యెడల వారిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చట్టరీత్యా క్రిమినల్ చర్యలు తీసుకోబడునని కార్యదర్శి పేరుతో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రజారోగ్య భద్రత దష్ట్యా ఆక్రమణలను తొలగించి నీటి వనరును కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆదిశగా కనీస ప్రయత్నం చేయకపోవడం విమర్శలకు దారితీస్తుంది.ఆక్రమణల తొలగింపు విషయంలో రాష్ట్ర హైకోర్టులో ఇప్పటికే విచారణను ఎదుర్కొంటున్న అధికారులు తాజాగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించేందు కేనని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్థుల నీటి అవసరాలను తీర్చడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందిస్తూ పంచాయతీకి ఆదాయాన్ని సమకూరుస్తున్న తాతినేని వారి చెరువు ప్రక్షాళనకు సంభందిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

చండీ యాగానికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని శ్రీ గంగాభవానీ అమ్మవారి ఆలయం వద్ద ఈ నెల 27న నిర్వహించనున్న మహా చండియాగానికి ఆలయ నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని పునర్నిర్మించి 11 సంవత్సరాలు పూర్తికావడంతో ఈనెల 26న చిన్న అమ్మవారికి కలశపూజలు, సంప్రోక్షణ చేసి 27న నాలుగు హెూమ గుండాల ద్వారా 16 మంది దంపతులతో మహా చండీ యాగం నిర్వహిస్తామని, గర్భాలయానికి ఎడమ పక్కన ఉన్న ఖాళీలో కూడా నీడగా ఉండేందుకు రేకులు అమరుస్తున్నామని ఆలయ చైర్మన్ కోట యుగంధర్ రావు తెలిపారు. మహా పూర్ణాహుతి అనంతరం భారీ అన్న సమారాధన కు ఏర్పాట్లు చేస్తున్నామని గంగానమ్మ అమ్మవారి భక్తులందరూ మహా చండీయాగంలోనూ తదుపరి జరిగే కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కపకు పాత్రులు కావాలని కోరారు.

ఉత్సాహంగా సైంటియా టెక్నోమీట్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన సైంటియా - 2023 టెక్నోమీట్ శుక్రవారం కళాశాల ఆడిటోరియంలో ఉత్సాహభరితంగా జరిగింది. ఈసందర్భంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంతకుముందు కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ ఎం.సగయరాజ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నాయతక్వ లక్షణాలతో పాటు ప్రశ్నించేతత్వం అలవరచలనే ఉద్దేశంతో తమ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఈ కార్యక్రమం నిర్వహించిందన్నారు. వివిధ కళాశాలల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. పేపర్, పేపర్ ప్రజంటేషన్‌లో కెబిఎన్ కళాశాల ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎస్.ఎ.బి.నెహ్రూ, సైంటియా కో ఆర్డినేటర్ కె.అపర్ణ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్మాణ రంగ సమస్యలపై వినతి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నిర్మాణ రంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం నగరంలోని రెవిన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాద్ కార్యాలయంలో కలసి

వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నిర్మాణ రంగ సమస్యలను పరిష్కరించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కరించడానికి కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చినట్లు బిల్డర్స్ అసోసియేషణ్ సభ్యులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో క్రెడాయ్ ఎపి వైస్ ప్రెసిడెంట్ రమణరావు, బిఎఐ వైస్ ఛైర్మన్ అత్తలూరి నాగమల్లేశ్వరరావు, నరెడ్‌కో నుండి ఎస్.పి. విజయ్‌కుమార్, హరి ప్రాసద్ రెడ్డి, బిఎస్‌కె పట్నాయక్ ఉన్నారు.

దుర్గగుడి ఛైర్మన్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి మహామండపంలోని ఏడో అంతస్తులో ఆలయ పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు కార్యాలయాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్

రాయన భాగ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆలయ సంబంధిత ఫైల్స్‌లో రాంబాబు సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎపి ఫైబర్ నెట్ ఛైర్మన్ డాక్టర్ పి.గౌతమ్‌రెడ్డి, ఏపిఐఐసి ఛైర్మన్ బండి పుణ్యశీల, ఉప మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజ, ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

బస్‌స్టేషన్ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్రంలోని వంద ఎపిఎస్‌ఆర్‌టిసి బస్‌స్టేషన్‌ల ప్రయివేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ ప్రాంగణంలో శుక్రవారం ధర్నా జరిగింది. జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలానీభాషా మాట్లాడుతూ

ఆర్‌టిసి బస్‌స్టేషన్లను లీజు పేరుతో ప్రయివేటు సంస్థలకు, కార్పొరేట్ వ్యక్తులకు ఇవ్వాలనే రాష్ట్ర ప్రభుత్వ సన్నాహాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిరావు, గ్జావియర్, శ్రీనివాసరావు, బిడిఆర్ రెడ్డి, మురహరిరావు పాల్గొన్నారు.

గంపలగూడెంలో...

జగ్గయ్యపేటలో...

మైలవరంలో...

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు
- కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా ధర్నాలు

నందిగామలో...

తిరువూరులో...

వత్సవాయిలో...

ఎ.కొండూరులో...

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ఎపి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. విజయవాడ వన్‌టౌన్ హెడ్ పోస్టాఫీస్ వద్ద జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సబ్సిడీల్లో కోతలు, ఉపాధి కల్పించని కేటాయింపులు, సంక్షేమం కుదించే చర్యలు, ప్రభుత్వ రంగంలో వాటాల అమ్మకాలు సరికాదన్నారు. పాలు, పెరుగుపైనా జీఎస్టీ విధించి పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. ఆఖరికి చెత్త మీద కూడా రూ.150 పన్ను విధించిన చెత్త ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. ప్రజల మధ్య కుల, మతాల పేరుతో బిజెపి మత విద్వేషాలు రెచ్చగొడుతోందన్నారు. 2014లో వెంకటేశ్వర స్వామి సాక్షిగా అమరావతికి రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని చెప్పిన ప్రధాని మోడీ 2023 వరకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. విద్య, వైద్యానికి కేంద్ర బడ్జెట్లో కేటాయింపు లేకపోవడం బాధాకరమన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ మోడీకి వ్యతిరేకంగా మాట్లాడడానికి సిఎం జగన్ భయపడుతున్నారన్నారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోగలమని, దానికి ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.శ్రీదేవి మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయినందున సామాన్యుల జీవనం సాగించడం భారంగా మారిందన్నారు. సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు, తూర్పు సిటీ నాయకులు పి.కృష్ణ, ఎస్.సుబ్బారెడ్డి, సిఐటియు నాయకులు ఎ.వెంకటేశ్వరరావు. దుర్గారావు, ఈ.వి.నారాయణ, ఐద్వా నాయకులు గాదె ఆదిలక్ష్మి, స్వప్న, ఆశ వర్కర్స్ జిల్లా నాయకురాలు ఎ.కమల పాల్గొన్నారు. **ప్రజాశక్తి - నందిగామ:** నందిగామ గాంధీ సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు చనుమోలు సైదులు, కటారపు గోపాల్, సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ ప్రజలకు నష్టం కలిగించేలా, కార్పొరేట్లకు మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వల్లూరి రవి శేఖర్, కర్రి వెంకటేశ్వరరావు, సయ్యద్ లాల్ సలాం, జి గోపి నాయక్, షేక్ హుస్సేన్, బచ్చలకూరి లాజరు, ఎర్రా శీను, బత్తుల వెంకటేశ్వర్లు, ఉప్పు శీను, హనుమంతరావు, చెరుకుమల్లి పిచ్చయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** మైలవరం బోసుబొమ్మ సెంటర్లో జరిగిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రావు రమేష్‌బాబు, నాయకులు వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, సిహెచ్ సుధాకర్, కె దేవేంద్ర, సిహెచ్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయి సెంటర్‌లో జరిగిన ధర్నాలో సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు మాట్లాడుతూ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, వి.రాము, గంగుల వెంకటేశ్వర్లు, పెంటి వెంకయ్య, కంచర్ల కొండయ్య, పెంటి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.
ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో జరిగిన ధర్నాలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలను అమలు చేయాలని, పోలవరానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఎం.మహేష్, ఎన్.ప్రకాష్, బేబీ సరోజినీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు బోసుబొమ్మ సెంటర్ బస్టాప్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, పి.శ్రీనివాసరావు, సాంబారు వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, మరకాల రాము పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** స్థానిక విగ్రహాల సెంటర్ వద్ద జరిగిన ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మీసాల గోపి, దివ్వల నాగేశ్వరరావు, జానపాటి వెంకటేశ్వరరావు, మల్లవరపు కుటుంబరావు, ఎన్ సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.కమల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పట్టణ కార్యదర్శి నాగమణి, నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల రాజేశ్వరి, షేక్ గౌస్‌మియా, ఎస్.రామనాథం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఎ.కొండూరు:** మండలంలోని చీమలపాడు గ్రామంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు పానేం ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, పంబి వెంకటేశ్వరరావు, భూక్య బిచ్చ, ఎస్.సోములు, బి.మురళీకృష్ణ, బి.శ్రీను, యోహాను, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇఎస్ఐ ప్రత్యేక సేవల పక్షోత్సవాలు ప్రారంభం

మాట్లాడుతున్న వేణుగోపాల్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఈయస్ఐ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇఎస్ఐ ప్రాంతీయ కార్యాలయం ఇన్‌ఛార్జి రీజనల్ డైరెక్టర్ ఎ.వేణుగోపాల్ అన్నారు. ఈయస్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పక్షోత్సవాల ప్రారంభ కార్యక్రమం తాడేపల్లిలోని మంతెన సత్యనారాయణ ఆశ్రమంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి రీజనల్ డైరెక్టర్ వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇయస్ఐలో సభ్యులుగా ఉన్న వారు ఎన్నో సేవలను ఇఎస్ఐ కల్పిస్తుందని వాటి పట్ల అవగాహణ కలిగి ఉండి వినియోగించుకోవాలన్నారు. ఈయస్ఐ అందిస్తున్న సేవలను తెలియజేసేందుకు మార్చి 10వ తేదీ వరకు పక్షోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా అవగాహనా సదస్సులు, వైద్య సదస్సులు, శుభ్రత, పరిశుభ్రత గురించి తెలియచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న పరిశ్రమలు, సంస్థల్లోని భీమాదారులు వారి యొక్క ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి అవలంభించాల్సిన జీవన విధానం గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈయస్ఐ అసిస్టెంట్ డైరెక్టర్ వి.శ్యామ్‌ప్రసాద్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా విభాగం అధ్యక్షురాలిగా విజయ

ప్రజాశక్తి-వత్సవాయి

మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా సంపత్ విజయ, చేనేత విభాగం అధ్యక్షునిగా పెంటి శ్రీనివాసరావుని నియమించినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కషి చేస్తామని, తమ మీద ఉంచిన నమ్మకాన్ని పోగొట్టుకోకుండా పని చేస్తామని తెలిపారు. అనంతరం వారికి సామినేని ఉదయభాను సన్మానం చేశారు.

కేంద్ర బడ్జెట్‌పై నిరసన వెల్లువ

కృష్ణా జిల్లావ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యాన ధర్నాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలనేగాక దేశ ప్రజలకు కూడా మరోసారి దగా చేసిందని సిపిఎం నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ధర్నాలు నిర్వహించారు. ప్లకార్డు ప్రదర్శిస్తూ రాష్ట్ర ప్రజలను తీవ్రంగా అన్యాయం చేసిన కేంద్ర బడ్జెట్ అని, వ్యతిరేకించండి కేంద్ర బడ్జెట్‌ను, బిజెపి-మోడీ డౌన్ డౌన్ అని నాయకులు, కార్యకర్తలు బడ్జెట్‌కు నినాదాలు చేశారు. కలెక్టరేట్ (కృష్ణా) + కేంద్రప్రభుత్వ బడ్జెట్లో ప్రజా సంక్షేమానికి నిధులు కేటాయించాలనీ, ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం డిమాండ్‌చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులను కేటాయించకుండా కోతలు విధించడాన్ని నిరసిస్తూ, ఏపీకి ప్రత్యేక హోదా కేటాయించాలని డిమాండ్‌చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కోనేరు సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంపాదన అంతా పెట్టుబడుదారులు, కార్పొరేట్ సంస్థలూ, వ్యక్తులకూ దోచిపెడుతూ దేశ ప్రజలపై మరింత పన్నుల భారం మోపుతోందన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, కమిటీ సభ్యులు సిహెచ్ జయరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి నిధులు కేటాయించకుండా పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉన్న బడ్జెట్‌ను ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏడుకొండలు, మచిలీపట్నం కమిటీ సభ్యులు ఎండీ యూనస్, ఐద్వా మచిలీపట్నం అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ విజయలక్ష్మి, కె.సుజాత, బి.భవాని, టి.చాందిని, ఈడే రామారావు, కె.అంబా ప్రసాద్, ముఠా యూనియన్ నాయకులు సురేష్ పాల్గొన్నారు. **గన్నవరం :** కేంద్రంలో బిజెపి ఓడిపోతేనే సంక్షేమ పథకాలు పేదలకు అందుబాటులోకి వస్తాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.వెంకటేశ్వరరావు అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సంక్షేమ పథకాలకు కోత విధించడాన్ని నిరసిస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆగిరిపల్లి రోడ్డులో ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, నాయకులు తాతబ్బాయి, నాగేశ్వరరావు, సాంబశివరావు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** బిజెపి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్‌కి మరొకసారి మోసం చేసిందని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌కు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు వీరమాచినేని జ్యోతి, కోసూరు శివ నాగేంద్రరావు, ప్రజా సంఘాల నాయకులు టి.బాజీ బాబు, సిపిఎం తోట్లవల్లూరు మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్, పట్టణ కమిటీ సభ్యులు సజ్జా బాలగంగాధర్, షేక్ ఇస్మాయిల్, పడాల లక్ష్మణరావు, బి.కీర్తి,ప్రశాంతి, నిమ్మాది గోపాల్, నాగమణి, అన్నే సుబ్బారావు, చిన్నమ్మ నాయుడు, గిద్దలూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఎం, ఎపి రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, అధ్యక్షులు మలిశెట్టి శివరామకృష్ణ, వంగల రాజు, బొడ్డు నాగరాజు, పట్టపు ఏసుబాబు, శ్యామలరావు పాల్గొన్నారు. **కంకిపాడు :** సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక మెయిన్‌సెంటరులో నిరసన కార్యక్రమం జరిగింది. ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు, కార్మికులు, పేదలకు బడ్జెట్లో వాటా తగ్గించిందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి తాడంకి నరేష్, మండల కమిటీ సభ్యులు జి.కుమారి, వి.శివశంకర్, జె.రవి, వి.జాన్ మోజెస్, వి.మరియదాసు, నాయకులు, సిహెచ్‌వి రెడ్డియ్య, కె.నాంచారయ్య, వి.నాగేశ్వరరావు, జి.వి.శాస్త్రి, పి.నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు పఠాన్ మహ్మద్‌ఖాన్, నాయకులు అదిశేషు, సాంబయ్య పాల్గొన్నారు. **చల్లపల్లి :** సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి యద్ధనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, మేడేపల్లి వెంకటేశ్వరరావు, లంక సత్యం, భద్రుడు, మునిపల్లి సోమేశ్వరరావు, ఆటో రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో

మచిలీపట్నంలో

బంటుమిల్లిలో

గన్నవరంలో

చల్లపల్లిలో

కంకిపాడులో

వేగంగా గృహ నిర్మాణాలు జరగాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-పెదపారుపూడి

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్నకాలీల్లో ఇళ్ల నిర్మాణాలు ఉగాదినాటికి వేగంగా పూర్తయ్యేలా కృషిచేయాలని ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి కోరారు. శుక్రవారం మండలంలోని దూళ్లవానిగూడెం గ్రామంలో గృహ నిర్మాణ లబ్ధిదారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సిఎం జగన్, కలెక్టర్ పి.రంజిత్‌భాష ఆదేశాల మేరకు ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషిచేస్తానని ఎంపిడిఒ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.హర్షవర్ధనరావు, ఎంపిటిసి చిగురుపాటి అశోక్ కుమారి, పంచాయతీ కారుదర్శి వి.సాగర్ రాణి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్లలంకలో 'ఇదేమి ఖర్మ'

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిధిలోని పాత ఎడ్లలంక గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం శక్రవారం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి పాలనలో పేదలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందటం లేదన్నారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, రాఘవ, విశ్వనాథపల్లి పాప, మైనార్టీ రాష్ట్రకార్యదర్శి షేక్ బాబావలి, పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి ఖలీల్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరం ఆదినారాయణ, ఎడ్ల లంక మాజీ సర్పంచ్ పీత వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు కె.వానం, కనకాల సత్యంబాబు, గొడుగు రవి, సింహాద్రి మోక్షఆనందం, పీతా తాతబ్బాయి, దోవా ఏసు తదితరులు పాల్గొన్నారు. **కోడూరు :** కోడూరు మండల పరిధిలోని హంసలదీవి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. టిడిపి కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు వైసిపి ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. టిడిపి నాయకులు కాగిత రామారావు, ఈజ్జినేని శివాజీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో

కోడూరులో

సంక్షేమ పథకాలు అందేలా చూడాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - మొవ్వ

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తిరిగి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో రాజ్యాధికారం చేపట్టేలా గృహ సారథులు కృషిచేయాలని పామర్రు ఎంఎల్‌ఎ కైలే అనీల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన మొవ్వ మండల గృహ సారథుల ఆత్మీయ సమావేశంలో ఆయన శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పలువురు వైసిపి నేతలు, ప్రజాప్రతినిధులు, గృహ సారథులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అనిల్‌కుమార్

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-అవనిగడ్డ

'నిరుద్యోగ పోరు..బడ్జెట్ తీరు' అనే అంశంపై విజయవాడలోని హోటల్ ఐలాపురంలో శనివారం ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటుచేశామని జై భీమ్ భారత్ పార్టీ అవనిగడ్డ యోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్ తెలిపారు.

అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

పమిడిముక్కల మండల పరిషత్ సమావేశంలో ఎంఎల్‌ఎ కైలే అనిల్‌కుమార్

ప్రజాశక్తి-పమిడిముక్కల

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కోరారు. పమిడిముక్కల మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పమిడిముక్కల ఎంపిపి కాసాని వేదసుప్రజ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు అన్ని తరగతుల ప్రజలకు పూర్తిస్థాయిలో, పారదర్శకంగా అందేలా కృషి చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తిచేశారు. మండల అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపు, సమస్యల పరిష్కారాcకి తనవంతుగా కృషిచేస్తానని వివరించారు. పమిడిముక్కల మండల వ్యవసాయశాఖ అధికారి గణేష్‌రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు సరసమైన ధరలకే అందజేస్తున్నామన్నారు. ఎంపిపి కాసాని వేద సుప్రజ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రానున్న వేసవిని దృష్టిలో గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తహశీల్దార్ రాజలక్ష్మి మాట్లాడుతూ నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పమిడిముక్కల ఎంపిడిఒ సుధాప్రవీణ్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిషత్ -పాధ్యక్షులు కొడమంచిలి మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎఇ శరాంబందిరాజు, ఎంపిటిసి సభ్యులు మైనేని కోటేశ్వరరావు, హనుమంతపురం, వీరంకి, శ్రీరంగపురం, పమిడిముక్కల సర్పంచ్‌లు కలపాల రాంబాబు,కాసాని నాగేశ్వరమ్మ, దిమ్మెట పద్మావతి, సునీతతోపాటుగా మేడూరు, కృష్ణాపురం సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్

కంగారొద్దు...త్వరలో బలమైన నేత వస్తాడు...

(మొదటి పేజీ తరువాయి)

కలిసి అక్కడికి వెళుతుంటే మధ్యలో ఓ వైసిపి గుండా అతని కారుపై దాడి చేసి కొట్టాడని, తప్పించుకుని వెళుతున్న పట్టాభిని పోలీసులు హైజాక్ చేసి ఒక రోజంతా కనిపించకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులపై రాళ్లు, కర్రలతో పోలీసుల దగ్గరుండి కొట్టించారని తెలిపారు. "దెబ్బలు తిన్న వారిపైనే కేసులు కట్టారు, శభాష్ పోలీసులు...మీకూ కుటుంబ సభ్యులుంటారు...వాళ్లంతా జరిగిన వాస్తవాలు టీవీల్లో చూసి ఉంటారు...మీకు ఆత్మసాక్షి ఉంటే వాళ్లను వెళ్లి అడగండి....మీరు చేసింది న్యాయమో, అన్యాయయో చెబుతారు" అన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించానని, అందువల్లే రాజశేఖర్ రెడ్డి, జగన్ రెడ్డి పాదయాత్ర చేయగలిగారని అన్నారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ప్రతిపక్ష పార్టీని లేకుండా చేయాలని అక్రమ కేసులు, దాడులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కనీసం పాదయాత్ర చేసుకునే అవకాశం కూడా లేకుండా అడుగడుగునా అడ్డంకులు సష్టిస్తున్నారని చెప్పారు. సైకో పాలన పోయే రోజులు దగ్గరపడ్డాయని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా మాజీ ఎంఎల్ఎలు బోడే ప్రసాద్, రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు పంచుమర్తి అనురాధ, ఆళ్ల గోపాలకష్ణ, గుండపనేని ఉమా వరప్రసాద్, దేవరపల్లి కోటేశ్వరరావు, జాస్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబు పర్యటనను పురస్కరించుకొని పెద్దఎత్తున పోలీసులను, సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని మోహరించారు.

మొదటి పేజీ తరువాయి

ఇళ్ల క్రమబద్ధీకరణ జరిగేనా..!

ముందు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ఉప్పరపేట ప్రజలకు పట్టాలు ఇప్పించేందుకు ప్రయత్నించారు. బూర్గుల చెరువు జల వనరుల శాఖ పరిధిలో ఉండటంతో ఆ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి సర్వే చేయించారు. ప్రస్తుతం చెరువు కింద ఆయకట్టు తక్కువగానే ఉండటంతో పట్టాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదని అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. అయినప్పటికీ ప్రజలు ఇళ్ల పట్టాలకు నోచుకోవడంలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం అభ్యంతరం లేని భూములను క్రమబద్ధీకరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం ఈనెల 6న జీవో ఎంఎస్ నంబరు 463ను విడుదల చేసింది. 300 చదరపు గజాల వరకు అభ్యంతరం లేని ఆక్రమణలను రూపాయికే క్రమబద్ధీకరించనున్నట్లు ప్రకటించింది. దశాబ్దాలుగా బూర్గుల చెరువు ప్రాంతంలో ఉన్న తమకు జీవో ఎంఎస్ నంబరు 463 కింద స్థలాలను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు. అక్కడ ఉన్న వారంతా పేదలే కావడంతో క్రమబద్ధీకరణకు ఆటంకం ఉండదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఉప్పరపేటలోని ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించి పట్టాల పంపిణీకి చర్యలు చేపడతామని స్థానిక ఎంఎల్ఎ వంశీ చెబుతున్నారు. అదే జరిగితే 400 కుటుంబాలకు మేలు చేకూరుతుందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా తమకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని పేదలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలిప్పిస్తానని రూ.12 లక్షలకు టోకరా

ఫణీంద్రబాబు రూ.4.50 లక్షలు, మల్లెల నితీష్ రూ.2.50 లక్షలు, ఇలా నలుగురూ కలిసి మొత్తం రూ.12 లక్షల వరకు రాజశేఖర్‌కు నగదు రూపంలో, ఫోన్ పే ద్వారా ఇచ్చారు. భవానీపురంనకు చెందిన మల్లంపల్లి కనకదుర్గ సమక్షంలో బాధితులంతా డబ్బులు ఇచ్చారు. అయితే ఇప్పటి వరకూ ఉద్యోగాలు ఇప్పించలేదు. దీంతో బాధితులు భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవానీపురం ఎఎస్ఐ పి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం - పి. నైనవరం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 4/2023 **తేది: 24-02-2023**

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పి.నైనవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ తెల్పిన పనులు చేయుటకు గాను ది. 09-03-2023వ తేది ఉదయం గం. 11.00ల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారితో గాని స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం గం. 3.00లకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో సదరు టెండరు తెరువబడును. మిగిలిన విషయములు ఆఫీస్ పని వేళలయందు తెల్పుకొనవలెను.

వ.నెం.	పని వివరము	పనిచేయవలసిన కాలము	డిపాజిట్లు
1.	పి.నైనవరం గ్రామ పంచాయితీ పరిధిలో వీధులు శుభ్రపరచుట, డ్రైన్సు క్లీన్ చేయుట - వగైరాలు (7 మంది)	01-04-2023 నుండి 31-03-2024 వరకు	5000/-
2.	వీధి విద్యుత్ లైట్లు రిపేర్లు (1)	01-04-2023 నుండి 31-03-2024 వరకు	
3.	నీటి సరఫరా - స్కీము నిర్వహణ (1)	01-04-2023 నుండి 31-03-2024 వరకు	

సం/- బట్ట సోమయ్య,
సర్పంచ్,
గ్రామ పంచాయితీ, పి. నైనవరం.

సం/- ఎస్. చెన్నకేశవరావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, పి. నైనవరం.

గ్రామ పంచాయితీ కార్యాలయం - పాతపాడు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 05/2023 **తేది: 24-03-2023**

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పాతపాడు గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ తెల్పిన పనులు చేయుటకు గాను ది. 09-03-2023వ తేది ఉదయం గం. 11.00ల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారితో గాని స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం గం. 3.00లకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో సదరు టెండరు తెరువబడును. మిగిలిన విషయములు ఆఫీస్ పని వేళలయందు తెల్పుకొనవలెను.

వ.నెం.	పని వివరము	పనిచేయవలసిన కాలము	డిపాజిట్లు
1.	పాతపాడు గ్రామ పంచాయితీ పరిధిలో వీధులు శుభ్రపరచుట, డ్రైన్సు క్లీన్ చేయుట - వగైరాలు (12 మంది)	01-04-2023 నుండి 31-03-2024 వరకు	5,000/-
2.	వీధి విద్యుత్ లైట్లు రిపేర్లు (2)	01-04-2023 నుండి 31-03-2024 వరకు	
3.	నీటి సరఫరా - స్కీము నిర్వహణ (2)	01-04-2023 నుండి 31-03-2024 వరకు	
4.	ట్రాక్టరు, ఆటో - డ్రైవర్లు (2)	01-04-2023 నుండి 31-03-2024 వరకు	

సం/- దేవగిరి సుజాత
సర్పంచ్
గ్రామ పంచాయితీ, పాతపాడు.

సం/- ఎస్. చెన్నకేశవరావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, పాతపాడు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - నాగాయలంక

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:81/2023 **తేదీ: 23.02.2023**

కృష్ణాజిల్లా నాగాయలంక మండలం నాగాయలంక గ్రామ పంచాయతీలో ఈ దిగువ షెడ్యూల్ పనులు చేయుటకు 2023-24 సం॥నకు సీల్డుటెండర్లు ది.02-03-2023వ తేదీ ఉదయం 10-00 గం.ల నుండి 11-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొని, అదేరోజు మధ్యాహ్నం గం.3-00లకు హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు ఆఫీస్ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	కాలము	ధరావత్తు
1.	రే॥కా॥పద్ధతిపై పారిశుధ్య పనులు చేయుటకు 23మంది	1.04.2023 నుండి 31.3.2024 వరకు	5000/- డిపాజిట్ హామీపత్రం
2.	వీధి దీపముల రిపేర్లు చేయుటకు విద్యుత్ ఎలక్ట్రిషియన్-2 (ఇద్దరు)	"	2000/- డిపాజిట్ హామీపత్రం
3.	పి.డబ్ల్యు.డి, పి.డబ్ల్యు.డి..ఎస్ మోటార్ ఆపరేటర్‌గా పనిచేయుటకు-1	"	1000/- డిపాజిట్ హామీపత్రం
4.	పంచాయతీ పారిశుధ్యపు ట్రాక్టర్ డ్రైవర్లు-3 (ముగ్గురు)	"	3000/- డిపాజిట్ హామీపత్రం
5.	పబ్లిక్ లెట్రిన్స్ శుభ్రపరుచు నిమిత్తము -1 (ఒకరు)	"	1000/- డిపాజిట్ హామీపత్రం
6.	గ్రామపంచాయతీ చేతిపంపు సామాన్లు సప్లయ్ చేయుటకు	"	2000/- డిపాజిట్ హామీపత్రం
7.	గ్రామ పంచాయతీకి అవసరమగు స్టేషనరీని సప్లయ్ చేయుటకు	"	2000/- డిపాజిట్ హామీపత్రం
8.	గ్రామపంచాయతీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామాన్లు సప్లయ్ చేయుటకు	"	2000/- డిపాజిట్ హామీపత్రం

కార్యదర్శి నోట్ : 1.గ్రామ పంచాయతీ నిధుల నిల్వలనుబట్టి జీతాలు చెల్లింపులు చేయబడును.
2.పిడబ్ల్యుఎస్ మోటారు ఆపరేటర్ ఐటిఐ, ఫిట్టర్ సర్టిఫికెట్ జతపర్చవలెను.
3.విద్యుత్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేయుటకు ఐటిఐ ఎలక్ట్రికల్ సర్టిఫికెట్ జతపర్చవలెను.
4.పూర్వ అనుభవమున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
5.టెండర్లను రద్దుపరుచు అధికారము గ్రామ పంచాయతీ వారికి కలదు.
6. ధరావత్తు చెల్లించి రశీదు జిరాక్స్ వుంచి టెండరు వేయవలెను.
7. గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండరు ఖాయపర్చబడును.

సం/- కె.అంకాలు
సర్పంచ్
గ్రామ పంచాయతీ, నాగాయలంక

(సం॥) జె.హెచ్.వి.పవన్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, నాగాయలంక

గ్రామపంచాయతీ కార్యాలయం, తుంగలవారిపాలెం

అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2023 **తేది : 23-02-2023**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, తుంగలవారిపాలెం గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ పనులు చేయుటకు 2023-24 ఆర్థిక సంవత్సరనకు సీల్డు టెండర్లు ది. 04-03-2023వ తేదీన ఉదయం 10.00 గం.లకు తుంగలవారిపాలెం గ్రామకార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారిచే అనుమతి పొందిన వారిచేగానీ తీసుకొని అదేరోజు మధ్యాహ్నం 2.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనివివరములు	టెండరు కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	రే॥కా॥ పద్ధతిపై పిడబ్ల్యుఎస్ మోటారు ఆపరేటర్లుగా పనిచేయుటకు గానూ -1 (ఒకరికి)	ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు	రూ.500/- లేదా డిపాజిట్ హామీపత్రం
2.	రే॥కా॥ పద్ధతిపై వీధి దీపములు రిపేర్లు చేయుటకు, వేయుటకుగానూ-1 (ఒకరికి)	ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు	రూ.500/- లేదా డిపాజిట్ హామీపత్రం

పంచాయతీ కార్యదర్శి నోట్ :
1) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3. ధరావత్తు చెల్లించి రశీదు జిరాక్స్ ఉంచి టెండరు వేయవలెను.
4) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండరు కాయపర్చబడును.

సం/- జె.హెచ్.వి.పవన్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, తుంగలవారిపాలెం.

సం/- తుంగల వాసుదేవరాజు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, తుంగలవారిపాలెం.

గ్రామపంచాయతీ కార్యాలయం, వేకనూరు

అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 13/2023 **తేది : 23-02-2023**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, వేకనూరు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ పనులు చేయుటకు 2023-24 ఆర్థిక సంవత్సరనకు సీల్డు టెండర్లు ది. 03-03-2023వ తేదీన ఉదయం 10.00 గం.లకు తుంగలవారిపాలెం గ్రామకార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ, వారిచే అనుమతి పొందిన వారిచేగానీ తీసుకొని అదేరోజు మధ్యాహ్నం 2.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనివివరములు	టెండరు కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	రే॥కా॥ పద్ధతిపై పిడబ్ల్యుఎస్ (మోటారు ఆపరేటర్లుగా పనిచేయుటకు గానూ -4 (నలుగురు)	ది.01-04-2023 నుండి ది.31-03-2024 వరకు	ఒక్కొక్కరికి రూ.500/- చొప్పున మొత్తం రూ.2000/- లేదా డిపాజిట్ హామీపత్రం
2.	రే॥కా॥ పద్ధతిపై వీధి దీపములు రిపేర్లు చేయుటకు, వేయుటకుగానూ-1 (ఒకరు)	ది.01-04-2023 నుండి ది.31-03-2024వరకు	రూ.500/- లేదా డిపాజిట్ హామీపత్రం
3.	రే॥కా॥ పద్ధతిపై పారిశుధ్య పనులు చేయుటకుగానూ-1 (ఒకరు)	ది.01-04-2023 నుండి ది.31-03-2024	ఒక్కొక్కరికి రూ.500/- చొప్పున మొత్తం రూ.1000/- లేదా డిపాజిట్ హామీపత్రం

పంచాయతీ కార్యదర్శి నోట్ :
1) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును. 2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 3. ధరావత్తు చెల్లించి రశీదు జిరాక్స్ ఉంచి టెండరు వేయవలెను.
4) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండరు కాయపర్చబడును.

సం/- జె.హెచ్.వి.పవన్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, వేకనూరు

సం/- తుంగల శ్రీలక్ష్మీ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, వేకనూరు

గ్రామపంచాయితీ కార్యాలయం - నాగాయలంక

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 83/2023 **తేది: 24-02-2023**

కృష్ణాజిల్లా నాగాయలంక మండలం, నాగాయలంక గ్రామపంచాయితీ పరిధిలో ది. 2023-24 ఆర్థిక సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూలులో తెలుపబడిన వేలంపాటకు ది. 09-03-2023వ తేదీన మధ్యాహ్నం గం. 2.00 ని॥లకు పంచాయితీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి సమక్షంలో పంచాయితీ కార్యదర్శి గారిచే గాని లేదా వారి అనుమతి పొందినవారిచే గాని బహిరంగవేలంపాట జరుపబడును. వేలంపాటలో పాల్గొనదలచిన వారు పంచాయితీనకు ఏవిధమైన బకాయిలు ఉండరాదు మరియు గత ఆరు నెలల్లోపు తహసిల్దారు గారిచే పొందబడిన సాల్వెన్సు రూ: 5,00,000/- విలువ గలది డిపాజిట్‌తోపాటు పాటల సమయంలో కార్యదర్శికి ఇవ్వవలెను. మిగిలిన వివరాలు ఆఫీసు పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	మండలం పేరు	గ్రామ పంచాయతీ పేరు	ఐటమ్ వివరం	పాటకాలపరిమితి	ధరావత్తు
1.	నాగాయలంక	నాగాయలంక	రోజువారీ ఆశీలు	1.4..2023నుండి 31.3.2024వరకు	3,00,000/-
2.	నాగాయలంక	నాగాయలంక	వారపుసంత ఆశీలు	1.4.2023 నుండి 31.3.2024వరకు	2,00,000/-

గమనిక: 1.సదరు పాట పెరుగుతున్న యెడల అవసరమునుబట్టి పాట మధ్యలో కోరిన పిదప మరల డిపాజిట్ చెల్లించవలెను. 2.సదరుపాట అయిన వెంటనే హెచ్చుపాట దారుడు పాట సొమ్మును 24గంటల్లోపు చెల్లించవలయును.

సం/- కె.అంకాలు
సర్పంచ్
గ్రామ పంచాయితీ, నాగాయలంక

(సం॥) జె.హెచ్.వి.పవన్‌కుమార్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, నాగాయలంక

CHANGE OF NAME

I, **KANJANGHATVALAPALLI SALEEM AYSHA PARVEEN** (Old Name), D/o. KANJANGHATVALA PALLI SALEEM R/o. D.No. 14-20-11, 1st Floor, Hotel Guru, Gandhi nagar, Vijayawada - 520 003. Krishna Dist, A.P. I, Declare that I have Changed my name to **AYSHA PARVEEN** (New Name) So, here after my name is known and called as **AYSHA PARVEEN** only.

CHANGE OF NAME

I, THRUVEEDULA SYAMALA (Old Name) D/o. Sambasivarao, Resident of D.No. 41-20/7-1, Beach Road, Near Kalpana Prints, Krishnalanka, Vijayawada-520013. I changed my name to **LAKSHMI SHYAMALA VANAM** Henceforth, I will be known as **LAKSHMI SHYAMALA VANAM**

ప్రకటన

గౌరవనీయులైన మైలవరం జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు

ఓ.యస్.నెం. 202/2016

ఇన్ ఐ.ఎ. నెం. 103/2018

బిట్వీన్
పామర్తి మల్లిఖార్జునరావు .... వాది
మరియు
బోళ్ళ ముత్తయ్య మరియు ఇద్దరు ... ప్రతివాదులు

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది / రెస్పాండెంట్, అయిన మీరు కోర్టులో హాజరగుటకు వాయిదా ది. 06-03-2023వ తేదీన వేసియున్నారు. సదరు వాయిదారోజున మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ కోర్టుకు హాజరై ఆక్షేపణలు వున్నచో తెలియ చేసుకొనవలెను. లేనిచో మీకు పరోక్షమున దావా తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పజ్జూరి వెంకట సాంబశివరావు,
వాది తరఫు న్యాయవాది,
సెల్ : 9949893633.
మైలవరం
ది.24-02-2023

సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండలం వెంకటాపురం గ్రామంలో సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు అడ్డుకున్నారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సెల్ టవర్ మాకొద్దు అంటూ నిరసన తెలిపారు. టవర్ నిర్మాణం అడ్డుకున్న గ్రామస్తులు, మహిళపై నిర్వాహకులు దాడి చేశారు. దీంతో వివాదం మోపిదేవి పోలీస్ స్టేషన్‌కు చేరింది.

రాష్ట్ర మహిళా కబడ్డీ జట్టుకు రజితం

ప్రజాశక్తి-గన్నవరం

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో జరిగిన అఖిల భారత ప్రభుత్వ ఉద్యోగులకు శుక్రవారం జరిగిన మహిళా కబడ్డీ పోటీల్లో హిమాచల్‌ప్రదేశ్‌తో రాష్ట్ర జట్టు ఫైనల్‌లో తలపడి ద్వితీయస్థానాన్ని పొంది రజిత పతకాన్ని సాధించి విజయకేతనం ఎగురవేసింది. కృష్ణాజిల్లా ముదునూరు ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయిని భవాని ఈ జట్టుకు న్యాయకత్వం వహించారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన సుమలత, కృష్ణాజిల్లాకు చెందిన గౌసియా, క్రాంతి జట్టు విజయానికి కృషి చేశారు. మహిళా జట్టు విజయం సాధించటం పట్ల రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ, రాష్ట్ర ఒలింపిక్, రాష్ట్ర కబడ్డీ సంఘం ప్రతినిధులు అభినందనలు తెలిపారు. జట్టు కోచ్ మేనేజర్లుగా సి.హెచ్ ప్రసన్న కుమార్, శ్రీనివాసరావు వ్యవహరించారు.

అభివృద్ధిని అడ్డుకోవద్దని నిరసన

ప్రజాశక్తి- మోపిదేవి

మండల పరిధిలోని నాగాయతిప్పలో పాఠశాల అభివృద్ధికి అడ్డుపడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు టిడిపి నాయకులు ద్రోహం చేస్తున్నారని

విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాల అభివృద్ధికి తోలుతున్న బుసక, మట్టి తవ్వకాలను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. టిడిపి నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు ఆరోపించారు. టిడిపి నాయకుల తీరుకు నిరసనగా స్వచ్ఛందంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధిని అడ్డుకోవడం మంచిది కాదని స్థానిక టిడిపి నాయకులను నిలదీశారు. దీంతో సమాధానం చెప్పలేక అక్కడి నుంచి వారు వెళ్లిపోయారు

మాట్లాడుతున్న శాస్త్రి

హయ్యర్ పెన్షన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాస్త్రి

ప్రజాశక్తి-చల్లపల్లి

సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులంతా హయ్యర్ పెన్షన్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎ శాస్త్రి కోరారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గుంటూరు బాపనయ్య భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి హయ్యర్ ఆప్షన్ ఫారమ్‌లు పెట్టుకోవడానికి ఈపీఎఫ్‌ఒ మార్గదర్శకాలు జారీ చేసిందని వివరించారు 29.12.22న ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం 1.09.14 ముందు హయ్యర్ ఆప్షన్ ఇచ్చి ప్రతి సంవత్సరం ఇచ్చే పి. ఫ్ స్లిప్‌లో హయ్యర్ ఆప్షన్ నమోదు చేసి ఉండి పూర్తి జీతం (బేసిక్‌ం డిఏ)పై 8.33 శాతం, పిఫ్ యాజమాన్యం వాటా నుండి 8.33 శాతం పెన్షన్ అకౌంట్‌కి జమచేసినా, ఏ కారణంతోనైనా తిరస్కరణ గురైన వారు రిటైరైన, సర్వీసులో ఉన్నవారైన హయ్యర్ పెన్షన్ పొందటానికి అర్హులన్నారు. తొట్టెంపూడి దుర్గాప్రసాద్ సమావేశానికి అధ్యక్షత వహించారు. కృష్ణాజిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు, కోశాధికారి వి.బి.రాజేశ్వరరావు, సిఐటియు మండల శాఖ కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు. అనంతరం 14 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా శీలం నారాయణరావు, అధ్యక్షులుగా టి.దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా వి.సాయిబాబు,, కార్యదర్శిగా బి.అన్సారి, సహాయ కార్యదర్శిగా బి.వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.జ్యోతి, సహాయ కార్యదర్శి పి.రమణారావు, కోశాధికారిగా ఎస్.ఆదినారాయణతో పాటు ఏడుగురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

బందరు మండలం చిన్నాపురం గ్రామంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడిచేసి ఐదుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.17,150 నగదును స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. బందరు డిఎస్‌పి మాసూం భాష ఆదేశాల మేరకు జరిపిన ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి గెలుపు ఖాయం : టిడిపి నాయకులు మనోజ్

ప్రజాశక్తి-గన్నవరం

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో టిడిపి గెలుపు ఖాయమని పారిశ్రామికవేత్త, టిడిపి నాయకులు వాసిరెడ్డి మనోజ్ చెప్పారు. శుక్రవారం గన్నవరంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. 70 ఏళ్ల చరిత్రలో గన్నవరంలో గొడవలు లేవన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న ప్రాంతంలో గొడవలు రెచ్చగొడుతున్నారన్నారు. టిడిపి కార్యాలయంపై వైసిపి దాడులు దారుణమని ఖండించారు. స్థానిక ఎమ్మెల్యే ఇలాంటి గొడవలను ప్రోత్సహించటం మంచిది కాదన్నారు.

శ్రీ అద్దంకి నాంచారమ్మ గ్రామోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు గ్రామంలోని శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి గ్రామోత్సవం ఘనంగా ప్రారంభమైంది. పెదప్రోలు ప్రధాన సెంటర్లోని శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శుక్రవారం గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్



గ్రామోత్సవంలో భాగంగా ఊరేగింపు

ఆకుల వెంకట్రామయ్య, అభివృద్ధి కమిటీ చైర్మన్ కుర్రా గురు ప్రసాద్‌ల ఆధ్వర్యంలో కార్యదర్శి కూరపాటి కోటేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన ప్రత్యేక పూజలు జరిగాయి. తహశీల్దార్ కూరపాటి నవీన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు, పిఎసిఎస్ చైర్ పర్సన్లు ఆది రాంబాబు, కోసూరు కోటేశ్వరరావు, దివి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అరజా లక్ష్మీ తులసి, యడ్లపల్లి లక్ష్మణరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్న గోపాల్, మెరకనపల్లి నరేష్, బాదర్ల లోలాక్షుడు నాయుడు పాల్గొన్నారు.

మండలి వెంకట్రామ్ పరామర్శ

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండలం బొబ్బర్లంక గ్రామంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ శుక్రవారం పలువురిని పరామర్శించారు. గ్రామానికి చెందిన సత్యనారాయణ ఇటీవల మరణించడంతో వారి ఇంటి వద్ద ఆయన చిత్రపటానికి

పరామర్శిస్తున్న మండలి వెంకట్రామ్

పూలమాలవేసి నివాళులర్పించారు. వేములపల్లి శ్రీహరి వరప్రసాద్, బాల హైమావతి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు కోనేరు శివలీల ప్రసాద్, కోనేరు నాగేశ్వరరావు, దోప్పలపూడి జగదీష్, కోనేరు వెంకటేశ్వరరావు, వేములపల్లి సందీప్, బాల కామేశ్వరరావు, బాల తేజ, పులిగడ్డ నాంచారయ్య(పసి), తదితరులు ఉన్నారు.

KONDAPALLI MUNICIPALITY

INVITATION FOR EXPRESSION OF INTEREST(EOI) TENDERS

Roc.No. 1179/2023-E1 Dated;24-02-2023

Kondapalli Municipality would like to calling 1st time for Expression of Interest tender for qualify agencies for preparation of Detailed Project Report for **"Providing house service connections and distribution network in Kondapalli Municipality"** under AMRUT-2.0 The last date for submission of EOI is 14-03-2023.

The Consultant with proven record and relevant expression may give Expression of Intrest along with Financial offer in terms of %(Percentage) on the value estimate for the pro1ect together with proof of Registration of Firm, Service Tax and Experience. So as to reach the under signed on or before 5.00 P.M on 14-03-2023.

The tenderer, who participates in the tenders should paid non-refundable deposit of Rs.20,000/- and schedule cost of Rs.1000/- through two demand drafts separately in favour of Municipal Commissioner, Kondapalli. The two demand drafts must have enclosed with tender schedules while filling of tenders and Consultant should have a valid Services Tax Registration. IT Registration(TI N) and certificate of Council of Architecture should be enclosed with tender.

The Municipal Commissioner, Kondapalli Municipality, Kondapalli reserve all rights to cancel, Reject or postpone and to fix up any special conditions for the above work on administrative grounds.

For further details, contact the Assistant Engineer, Kondapalli during working hours or over Phone No. 7893453111.

Sd/- Ch.Venkateswarlu
Commissioner,
Kondapalli Municipality

నేడు జడ్‌పి సర్వసభ్య సమావేశం

సిఇఒ శ్రీనివాసరావు వెల్లడి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10.30 గంటలకు జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన జరుతుందని జిల్లా పరిషత్ సీఈఓ జి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ సభ్యులు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల అధికారులు హాజరు కావాలని కోరారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో శనివారం ఉదయం 11 నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం జరుగుతుందని డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సలహాలు, సూచనలు ఫోన్ ద్వారా ఇవ్వాల్సిందిగా కోరారు. చరవాణి : 9959225466లో సంప్రదించాలని సూచించారు.

రామాలయాలకు ఎంఎల్‌ఎ వంశీ రూ.4 లక్షలు వితరణ

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు)

ఉంగుటూరు మండలం నాగవరప్పాడు గ్రామంలోని రెండు రామాలయాల నిర్మాణం నిమిత్తం గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ రూ.4 లక్షలు ఆర్థిక సహాయాన్ని తన సొంత నిధులు నుండి మంజూరు చేశారు. నాగవరప్పాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయం, తుది దశ నిర్మాణ పనుల్లో ఉన్న శ్రీ సీతారామ మందిరం ఆలయ కమిటీల సభ్యులు ఎమ్మెల్యే వంశీని ఇటీవల కలసి తమ ఆలయాల నిర్మాణ పనులు పూర్తికావటానికి ఆర్థిక సహాయం అందజేయాల్సిందిగా కోరారు. స్పందించిన శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ 50 శాతం నిర్మాణం పూర్తయిన శ్రీ కోదండ రామాలయానికి రూ.3 లక్షలు, 90 శాతం పనులు పూర్తయిన శ్రీ సీతారామ మందిరానికి రూ.లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. పై మొతాతన్ని గన్నవరంలోని వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఆలయ కమిటీల ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు నాగవరప్పాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ప్రజాశక్తి-నందిగామ, విజయవాడ: నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నం ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. రంగారెడ్డి జిల్లాలో బార్ అసోసియేషన్ మెంబర్ నారపాక సురేంద్రపై దాడిని నిరసిస్తూ, మచిలీపట్నంలో న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణపై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేయడాన్ని వ్యతిరేకిస్తూ విధులు బహిష్కరించినట్లు జీవరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బొందలపాటి రామకృష్ణ, డి వెంకటేశ్వరరావు, సిహెచ్ సాంబశివరావు, సిహెచ్ శివరామకష్ణ పాల్గొన్నారు. అలాగే విజయవాడ కోర్టు సముదాయంలోని ఆయా కోర్టుల్లోని న్యాయవాదులు విధులు బాయ్‌కాట్ చేసి నిరసన తెలిపారు. తప్పుడు కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

స్థానికులతోనే మైలవరం అభివృద్ధి : జ్యేష్ట

ప్రజాశక్తి-మైలవరం: స్థానికులతోనే మైలవరం అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే జ్యేష్ట రమేష్‌బాబు అన్నారు. మన మైలవరం మన నాయకత్వం అనే నినాదంతో శుక్రవారం స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క నియోజకవర్గ నుంచి మైలవరం వచ్చి గెలుపొందిన నాయకులు స్థానిక సహజ వనరులను దోపిడీచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి నిరోధకులుగా మిగిలిపోతున్నారన్నారు. స్థానికులనే అభ్యర్థులుగా ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, కాంగ్రెస్, బిజెపి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రైతు విభాగం అధ్యక్షునిగా జొన్నలగడ్డ

ప్రజాశక్తి-మైలవరం: ఎన్టీఆర్ జిల్లా వైసిపి రైతు విభాగం అధ్యక్షునిగా మండలంలోని చంద్రాల గ్రామానికి చెందిన జొన్నలగడ్డ గంగాధర్‌రావు ఎన్నికయ్యారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆశీస్సులతో తనకు ఈ పదవి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. రైతులకు అవసరమైన అన్ని విషయాలను సంగ్రహించి పరిశీలించి వారికి ఉపయోగపడే విధంగా పనిచేస్తానని అన్నారు.

పచారీ సరుకుల్లోనూ దోపిడీ : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రంలోని ఏడు ప్రధాన ఆలయాల్లో పచారీ సరుకుల కాంట్రాక్టుల్లోనూ దోపిడీ జరుగుతుందని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికి సరుకుల సరఫరాకు గతంలో ఉన్న రూ.5 కోట్ల టర్నోవర్ స్థానంలో పది కోట్ల నిబంధన తెచ్చారని విమర్శించారు. ఏడు ఆలయాలకు రూ. 500 నుంచి 600 కోట్ల విలువైన పచారీ సరుకులు సరఫరా చేసేది కేవలం ఇద్దరు కాంట్రాక్టర్లు మాత్రమేనని చెప్పారు. హోల్‌సేల్ రేట్లకు కాకుండా రిటైల్ రేటుపై 25 శాతం లాభాలు వేసుకుని సరుకులు సరఫరా చేస్తున్నారని, ఒక్క ఏడాదికి రూ.125 నుంచి 150 కోట్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు. యాత్రికులు ఆలయాలకు ఇచ్చే కానుకలు, డబ్బులను ఇటువంటి కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు శానంపూడి శిరీష, తమ్మిన రఘు, కార్మికొండ శివరామకృష్ణ, నాయకులు పులి

2 నుండి సైన్స్ ఎక్స్‌పో

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడంతో పాటు పోటీ తత్వాన్ని పెంచే విధంగా సేఫ్ (స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ), ఆంధ్రా లయోలా కళాశాల సంయుక్తంగా మార్చి 2వ తేదీ నుండి మూడు రోజుల పాటు సైన్స్ ఎక్స్ పో-2023 నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు తెలిపారు. రింగురోడ్డు వద్ద గల ఆంధ్రా లయోలా కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో సైన్స్ ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రశ్నించేతత్వంతో పాటు, భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే ఈ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నారని, దీనికి లయోలా కళాశాల పూర్తి సహకారం అందించడం అభినందనీయమని తెలిపారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులను జూనియర్స్ కేటగిరిగా, డిగ్రీ, పిజి, ప్రొఫెషనల్ విద్యార్థులను సీనియర్స్‌గా పరిగణించి ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. సేఫ్ అధ్యక్షులు జి.జ్యోత్స్న మాట్లాడుతూ మహిళల రక్షణ సామాజిక బాధ్యత నినాదంతో

సైన్స్ ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

౨౦౨౨ నుండి మార్పు కోరుకుంటూ మూఢనమ్మకాలు, కాలం చెల్లిన ఆచారా వ్యవహారాలు వంటి వాటిపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థుల్లో సైన్సు విజ్ఞానం పెంపొందించాలనే ఉద్దేశంతో ఆంధ్రా లయోలా కళాశాల భాగస్వామ్యంతో సైన్స్ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రా లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ వై.ఎస్.ప్రభు మాట్లాడుతూ సైన్స్ ఎక్స్‌పో నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే సైన్స్ ప్రదర్శనకు 180కి పైగా ఎంట్రీలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేఫ్ కార్యదర్శి జి.వాణి, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల లెక్చరర్ శుభ తదితరులు పాల్గొన్నారు.

బాలల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు వినియోగించుకొని బాలబాలికలు ఉన్నత శిఖరాలకు ఎదగాలని గ్రామ సర్పంచ్ రాధాకుమారి అన్నారు. శుక్రవారం మాచినేనిపాలెం మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరుణ వసతి గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. అనంతరం ట్రస్ట్ ఏర్పాటు చేసిన శానిటరీ న్యాప్కిన్సుని బాలికలకు అందించారు. సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యాప్తికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందని, నాడునేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధికి విశేష కషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్కే జానీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం పరిధిలోని 11 కెవి ఐరన్ యార్డ్ ఫీడర్ లైన్ల మరమ్మతులో భాగంగా ఈనెల 25వ తేదీ శనివారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు కరెంట్ ఆఫీస్ ఎదురు పాత యం.ఐ.జి బ్లాకులు, ఎల్ఐజి బ్లాకులు, ఐరన్ యార్డ్, రిలయన్స్ పక్కన పడమటవారి వీధి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గూడ్స్ వాహనాలు అందజేత

ప్రజాశక్తి-కంచికచర్ల: కీసర గ్రామంలోని స్వర్ణ టోల్ వే సంస్థ ఆధ్వర్యంలో అక్షయ పాత్ర ఫౌండేషన్‌కు అశోక్ లైలాండ్‌కు చెందిన రెండు గూడ్స్ వాహనాలు అందజేశారు. సీయస్ఆర్ యాక్టివిటీ కార్యక్రమంలో భాగంగా టోల్ వే సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కీసర టోల్ ప్లాజా వద్ద సంస్థ సెక్రటరీ రమణ సాయి, సిఈఓ రాజారావు, మేనేజర్ జయప్రకాష్ తదితరులు అక్షయపాత్ర ఫౌండేషన్ నిర్వాహకులు వంశీధర్ దాస్‌కు వాహనాలు అందజేశారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కంచికచర్ల: మండల పరిధిలో జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు. పరిటాల సమీపంలో రాతి క్వారీలకు వెళ్లే రోడ్డు వద్ద మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ క్రషర్ల నుంచి వచ్చే టిప్పర్లు జాతీయ రహదారి పైకి ఎక్కే క్రమంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అక్కడ గతంలో ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మెలను కొందరు పక్కకు జరిపిన క్రమంలో ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా క్రేన్ సహాయంతో వరస క్రమంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దాతల సహకారంతో రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పివియస్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

నవజాత శిశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ రెటినోపతి ఆఫ్ ప్రీ మెచ్యూరిటీ కోసం శిశువులకు వైద్య పరీక్షలను నిర్వహించేందుకు అత్యాధునిక వైద్య విధానాలను అవలంభిస్తున్నట్లు ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ సమీరానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు అన్ని ప్రాంతాల్లో శిశువులకు కంటి వైద్య సేవలను నిర్వహించి అంధత్వాన్ని నివారించడంలో ప్రముఖ పాత్ర వహించినట్లు తెలిపారు. విజయవాడలోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌లో సుమారు ఎనిమిది వేల మందికిపైగా చిన్నారులకు నేత్ర వైద్య పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. త్వరలో అన్ని ప్రాంతాలలో నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు శిశువుల్లో కంటి జాగ్రత్తలను ఏవిధంగా తీసుకోవాలో కూడా తెలియజేసినట్లు తెలిపారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఓల్డ్ స్టూడెంట్స్ చైర్మన్ చనమోలు వరప్రసాద్ తెలిపారు. ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నూజివీడు రోడ్డులోని సిఎంఆర్ ఫంక్షన్ హాలులో ప్రముఖ వైద్యనిపుణులు సేవలందిస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో ట్రస్ట్ గౌరవాధ్యక్షులు చలువాది మల్లికార్జునరావు, కాటమనేని వెంకటేశ్వరరావు, సెక్రటరీ జూలకంటి ప్రసాద్, కోయసుధ, కోర్ కమిటీ మెంబర్ చలువాది మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

ఆరుగురికి సిఎం సహాయ నిధి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆరుగురు లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన రూ.4.11 లక్షల విలువ గల చెక్కులను ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, కో ఆప్షన్ సభ్యులు దాసు, నాయకులు చల్లా బ్రహ్మాం, చిరుమామిళ్ల చిన్ని, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, ఐలపోగు రాంబాబు, పారుపల్లి హరిబాబు, జుజ్జూరు నాగుల్ మీరా పాల్గొన్నారు.

సాగునీరందక ఎండుతున్న పంటలు

మరమ్మతులకు నోచని వేదాద్రి ఎత్తిపోతల పథకం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నియోజకవర్గంలో చివరి భూములకు సాగునీరు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ఎస్‌పి కంచల, ఏటూరు మేజరు కాలవలలో నీరు పారుదల లేక పత్తి, మిర్చి, మొక్కజొన్న, అపరాలు, మాగాణి పంటలు ఎండిపోతున్నాయి. సుమారు 20 వేల ఎకరాలలో సుబాబులు సాగు ప్రధానంగా ఉంది. ఎన్ఎస్‌పి ఆయకట్టు పరిధిలో సుమారు 16 వేల ఎకరాల్లో మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. మిర్చి పంటకు ఆరుతడి నీరు లేక రైతులు ఇబ్బందులకు గురౌతున్నారు. ఎన్ఎస్‌పి ఆయకట్టుకు అనుబంధానంగా ఉన్న వేదాద్రి - కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతులకు గుర్రై మోటార్లు పని చేయకపోవటంతో సాగు నీరు పారుదల లేదు. గతంలో రూ.5 కోట్ల వ్యయంతో వేదాద్రి ఎత్తి పోతల పథకం మరమ్మతులు చేసినా మోటార్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎత్తిపోతల పథకం కమిటీ ఉందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. వేదాద్రి ఎత్తిపోతల పథకం

నీటి పారుదల లేక అధ్వానంగా ఉన్న ఎన్‌ఎస్‌పి కంచల మేజరు కాలవ

మరమ్మతులకు రూ.7 కోట్లు కేటాయిస్తామని అధికార పార్టీ నాయకులు హామీనిచ్చినా ఆచరణకు నోచుకోలేదు. దీనిపై నందిగామ ఎన్ఎస్‌పి డిఇ శ్రీనివాస్ మాట్లాడుతూ వేదాద్రి ఎత్తిపోతల పథకం సకాలంలో పని చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్ఎస్‌పి ఆయకట్టు పరిధిలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.